ఆంధ్రజ్యోతి ప్రవాస



# డల్లాస్‌లో మహాత్మా గాంధీ మెమోరియల్ వద్ద అమర జవాన్లకు శ్రద్ధాంజలి



**డల్లాస్, టెక్సాస్:** అమెరికాలోని మహాత్మా గాంధీ మెమోరియల్ అఫ్ నార్త్ టెక్సాస్(ఎమ్‌జీఎమ్ఎన్‌టీ) ఆధ్వర్యంలో ఇర్వింగ్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ ప్లాజా వద్ద ఉగ్రవాద దాడిలో మరణించిన 49 మంది వీర జవాన్లకు శనివారం పుష్పాంజలి ఘటించారు. ఎమ్‌జీఎమ్‌టీ ఏర్పాటు చేసిన “అమరవీరుల శ్రద్ధాంజలి” కార్యక్రమంలో వందలాది మంది ప్రవాస భారతీయులు విషన్న వదనాలతో వీరమరణం పొందిన వారికి నివాళులర్పించారు. ఫొటోల కోసం క్లిక్ చేయండి

ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ మెమోరియల్ ఛైర్మన్ డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. ఫిబ్రవరి 14 భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజని ఆవేదన వ్యక్తం చేశారు. వీరజవాన్లపై దొంగచాటుగా దాడి చేసి వారి ప్రాణాలను బలిగొనడం ఒక అనాగరిక పిరికిపంద చర్య అని తీవ్రంగా ఖండించారు. దాడిలో మరణించిన కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగిన వెంటనే అమెరికాలో ఉన్న భారత సంతతికి చెందిన అమెరికా రాజకీయ నాయకులకు, స్థానిక కాంగ్రెస్ ప్రతినిధులకు, సెనెటర్స్‌కు

దాడి వివరాలను ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ సలహామండలి సభ్యుడు అరుణ్ అగర్వాల్, ప్రసాద్ తోటకూర తెలియజేయగా.. దాదాపుగా 50 మంది అమెరికా రాజకీయ నాయకులు ఈ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించి తమ సంతాపం తెలియజేశారు. ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేసి ఈ ఉగ్రవాదాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ దాడిలో మరణించిన అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించి, కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎంఎన్‌టీ బోర్డు సభ్యులు రావు కల్వల, బి.ఎన్ రావు, జాన్ హమొండ్, అక్రం సయ్యద్, కమల్ కౌశల్, కమ్యూనిటీ లీడర్స్ జాక్ గద్వాని, షబ్నం మొద్గిల్, స్వాతి షా, ముజ్బుర్ రెహమాన్, తన్వీర్ అర్ఫీ, బెనజీర్, హరి పాత్రో, అరుణ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.